టీడీపీ అభ్యర్థులకు బీ-ఫారం అందజేత

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఆదివారం మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు బీ-ఫారం అందజేశారు. చంద్రబాబు నాయుడు వద్ద బీ-ఫారంలు అందుకున్న వారిలో తిరుపతి పార్లమెంటుకు సంబంధించి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (సర్వేపల్లి), కురుగొండ్ల రామకృష్ణ (వెంకటగిరి), బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి (శ్రీకాళహస్తి), కోనేటి ఆదిమూలం (సత్యవేడు), నెలవల విజయశ్రీ (సూళ్లూరుపేట), పాశం సునీల్ కుమార్ (గూడూరు) ఉన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 22, ఏప్రిల్ 2024 8పేజీలు

పోస్టల్ బ్యాలెట్‌కు గడువు పొడిగింపు

అవకాశాన్ని ఉద్యోగస్తులు వినియోగించుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు ఆఖరు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సార్వత్రిక ఎన్నికలు - 2024 కి సంబంధించి ఎన్నికల విధులకు కేటాయించ బడ్డ అధికారులు, సిబ్బందికి జిల్లాలో ఓటు హక్కు ఉన్నట్లయితే వారి ఓటు హక్కును వినియోగించు కునేందుకు పూరించిన ఫారం -12 పోస్టల్ బ్యాలెటను ఈ నెల 23వ తేదీ లోపు హెచ్ఓడి లు జిల్లా కలెక్టర్ కు అందజేయాలన్నారు. జిల్లాలో ఓటు హక్కు కలిగి ఎన్నికల విధులకు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వివరాలను సంబంధిత హెచ్ఓడి లు అందజేసేందుకు ఈనెల 22 వరకు ఉన్న అవకాశాన్ని మరో రోజు పొడిగించి 23 వ తేదీ వరకు చేయడం జరిగిందన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది ఫారం 12- (డి) ని పూరించి అందజేయాలన్నారు. ఇతర జిల్లాలకు చెందిన అధికారులు, సిబ్బంది చిత్తూరు జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్నట్లైతే అటువంటి వారు ఫారం -12 అనెగ్జర్ 12 ను హెచ్ ఓ డి ల ద్వారా జిల్లా కలెక్టర్ వారికి సమర్పించాలన్నారు. ఏ అధికారి, సిబ్బంది నిర్ణీత సమయంలోపు జిల్లా కలెక్టర్ ద్వారా ఫారం -12,అనెగ్జర్ (ఇ) ని పూరించి సమర్పించని యెడల వారు వారి సొంత నియోజకవర్గాలకు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించు కోవలసి ఉంటుందని, అటువంటి వారికి చిత్తూరు జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయం ఉండదన్నారు.కావున అధికారులు, సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఈ నెల 23 లోపు సంబంధిత హెచ్ఓడిల ద్వారా ఫారం -12,అనెగ్జర్ (ఇ) పూరించి అందజేయాలని ఆ ప్రకటన లో తెలిపారు.

ఎన్నికల సంబంధిత అంశాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-తిరుపతి: సార్వత్రిక ఎన్నికలు -2024 లో భాగంగా నేడు ఆదివారం కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ జిల్లాలోని పలు నియోజక వర్గాలలో సుడిగాలి పర్యటన చేశారు.పర్యటనలో భాగంగా మొదట 169-సత్యవేడు నియోజకవర్గంలోని నారాయణవనం మండలం మరియు పిచ్చాటూరు మండలాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, ఇంటీరిం స్ట్రాంగ్ రూం లను, పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ తదితర ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలించారు. 169- సత్యవేడు నియోజకవర్గంలోని నారాయణవనం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ స్టేషన్లు 141, 142, 143 లను పరిశీలించి సెక్టార్ అధికారులు, బిఎల్వో లతో మాట్లాడుతూ సదరు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో పోలీస్ బందోబస్తు సక్రమంగా ఉండాలని, పోలింగ్ కేంద్రంలో నీడ ఏర్పాటుకు షామియానా ఏర్పాటు ఉండాలని, ర్యాంపు తదితరాలను పరిశీలించారు. పోస్టు నుండి రిటర్న్ అయిన పెండింగ్ ఎపిక్ కార్డులు అన్నిటినీ సంబంధిత ఓటర్లకు బిఎల్వో ల ద్వారా అందచేయాలని సూచించారు. క్లైమ్స్ పెండింగ్ పై దృష్టి పెట్టి ఈ నెల 25 నాటికి పూర్తి కావాలని, ఎ ఎస్ డి లిస్ట్ పక్కాగా తయారు కావాలని, హోం ఓటింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్, ఏర్పాటు, కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని ఈఆర్ఓ తెలిపారు. సెక్టరల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ కు విధులు కేటాయించబడిన సిబ్బందికి కనీస వసతులు ఏర్పాటు కల్పించాలని సెక్టరల్ అధికారులు, బిఎల్వో లను కలెక్టర్ ఆదేశించారు. నారాయణ వనం అనంతరం పిచ్చాటూరు మండల తాసిల్దారు కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కలెక్షన్ కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను, రిజిస్టర్లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఫారం 12 నందు పోస్టల్ బ్యాలెట్ ఏ విధంగా సేకరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సెక్టరల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, హోం ఓటింగ్ 85 సం. పై బడిన వారిని సంప్రదించినప్పుడు వారికి పోలింగ్ కేంద్రాల్లో చేస్తున్న ఏర్పాట్లు షేడ్, వీల్ చైర్లు, ర్యాంపు ఓటింగ్ ఏర్పాటుకు త్వరితగతిన జరిగేలా ఏర్పాట్లను వివరించి వారి అంగీకారం మేరకు తదనుగుణంగా వారితో ఫోటో, రికార్డింగ్ ఉండాలని సూచించారు. దాసుకుప్పంలోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలోని 278, 279 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు సెంట్రల్ పోలీస్ బందోబస్తు, స్టేట్ పోలీస్ నిబంధనల స్కేల్ మేరకు ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని డిఎస్పీ శ్రీనివాస రావుకి సూచించారు. మైక్రో అబ్జర్వర్లు ఉంటారని వెబ్ కాస్టింగ్, వీడియో గ్రఫీ ఉంటుందని తెలిపారు. ఈవిఎం సెకండ్ ర్యాండమైజేషన్, కమిషనింగ్ సెక్టార్ వారీగా ఏర్పాటుతో బందోబస్తు నడుమ చేపట్టాలని సూచించారు. విజిటర్స్ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సత్యవేడు తాశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ ను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు సూచించిన తేదీలలో ఏర్పాటు చేయాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్యవేడు ఈఆర్ఓ నరసింహులు, నారాయణ వనం తహశీల్దార్ శంకర్ రావు, సెక్టరల్ అధికారులు, బిఎల్వోలు, తదితర అధికారులు

ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి: జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర- తిరుపతి : సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో స్వీప్ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఓటర్లను చైతన్యపరిచే విధంగా పలు కార్యక్రమాలు చేపట్టి మే13 పోలింగ్ రోజున ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా నిష్పాక్షికంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించి ఓటింగ్ శాతం పెరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం ఉదయం స్థానిక తిరుపతి ఎంఆర్ పల్లి సర్కిల్ నుండి లక్ష్మీపురం సర్కిల్ వరకు ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ గారు తిరుపతి మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్ తో కలిసి మునిసిపల్ శాఖ వారు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన స్వీప్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలు, విద్యార్థులు, అధికారులు, తదితరులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించి అక్కడే ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ ఫ్లెక్సీ పై తమ అమూల్యమైన సందేశం ప్రజాస్వామ్య పండు గలో మనం అందరం పాల్గొందాం, స్వేచ్ఛా పార దర్శక, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలుపుతూ సంతకాలు చేశారు. అనంతరం సెల్ఫీ బూత్ పాయింట్ నందు ఫోటో దిగి అనంతరం బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమాల నిర్వహణ ఒక ప్రణాళిక ఏర్పాటుతో జిల్లా, నియోజవర్గ, బూత్ స్థాయిలో ఓటర్లను చైతన్యపరిచేందుకు పలు కార్యక్రమాలు చేపట్టామని, అందులో భాగంగా నేడు తిరుపతి పట్టణంలో మున్సిపల్ శాఖ వారు స్వీప్ కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం మే 13 వ తారీకున జరిగే పోలింగ్ రోజున ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, గతంలో 2019 సాధారణ ఎన్నికలలో, బై ఎలక్షన్ లలో పోల్ అయిన ఓటింగ్ శాతానికి మించి మన జిల్లాలో ఈ సార్వత్రిక ఎన్నికల్లో 90 నుండి 95 శాతం ఓటింగ్ జరిగేలా అన్ని రకాల చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువత ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కోరారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఎథికల్ ఓటింగ్ వేయాలని కోరారు. 85 సం.ల పై బడి పోలింగ్ కేంద్రాలకు రాలేని వారికి హోం ఓటింగ్, అబ్సెంటీ ఓటర్లు,పిడబ్ల్యుడి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని, అలాగే పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన వీల్ చైర్స్, త్రాగు నీటి వసతి, విద్యుత్ ఏర్పాటు, షేడ్, ర్యాంపు తదితరాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావ రణంలో నిష్పాక్షికంగా పారదర్శకంగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి మురళీకృష్ణ, మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ అమరయ్య, డిప్యూటీ కమిషనర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

24న కాంగ్రెస్ అభ్యర్థి బివిఎం శివశంకర్ నామినేషన్

విశాలాంధ్ర-పలమనేరు : స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంకాలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి వి ఎం శివశంకర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ 50 వేల ఓట్లతో గెలుపొందడం ఖాయమని జోష్యం తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీకి ప్రచారానికి వెళ్ళినప్పుడు సామాజిక మధ్యమాలలో తను బివియం క్రియేషన్స్ ద్వారా సమాజానికి స్ఫూర్తి ని ఇచ్చే తీసిన ప్రైవేట్ ఆల్బమ్ ను చూసి ప్రజలు వద్ద నుండి విశేష స్పందన లభిస్తుందని ఆయన తెలిపారు. యే జన్మలో చేసిన రుణమో ఈ జన్మలో ఋణం తీర్చుకునే అవకాశం వచ్చిందన్నారు.అదేవిధంగా నియోజక వర్గం లోని గ్రామాలలో మండలాల్లో త్రాగునీటి సమస్య డ్రైనేజీ రోడ్ల సమస్యలుమొదలగు సమస్యలను నా దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. షర్మిలమ్మ ముఖ్యమంత్రిగా తాను ఎమ్మెల్యే గా అధికారం చేపట్టిన వెంటనే 2500 కోట్లు తో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు

అభివృద్ధి జరిగిఉంటే మరో అవకాశం ఇవ్వండి: పావనీగౌడ

విశాలాంధ్ర – వి.కోట: మీ గ్రామాల్లో నా భర్త మీ ఎమ్మెల్యే వెంకటేగౌడ వల్ల అభివృద్ధి జరిగిఉంటే మరో సారి ఎమ్మెల్యే గా అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే భార్య పావనీగౌడ ప్రజలను కోరుతున్నారు. ఆదివారం మండలంలోని పాముగానిపల్లి పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా వేణుగోపాలపురం, బైసుకుప్పం, గుమ్మిరెడ్డి పల్లి, యర్నపల్లి, పాముగాని పల్లి, కొత్త చిన్నె పల్లి, పాతూరు గ్రామాలలో తిరిగి ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి తన భర్త వెంకటేగౌడ ను మరోమారు ఎమ్మెల్యే గా గెలిపించాలని అభ్యర్థించారు.ఆమె వెంట స్థానిక ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీం ఖాన్, స్థానిక సర్పంచ్ సుబ్బారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, సుభాష్, ఎంపీటీసీలు మంజునాథ యాదవ్, ఆనంద్, నారాయణ స్వామి, పంచాయతీ కన్వీనర్ సురేష్ రెడ్డి, మహిళా సభ్యులు గౌరమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోయకొండలో భక్తుల రద్దీ

విశాలాంధ్ర–చౌడేపల్లి: ప్రముఖ శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తజనంతో కిటకిటలాడింది. ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు కొండకి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. చల్లని తల్లి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. వేసవి ఎండలకు నడక మార్గంలో భక్తులు ఇబ్బందులకు గురి అయ్యారు. నడక మార్గంలో చలువ పందిళ్లు, విరివిగా త్రాగునీటి వసతి కల్పించాలని భక్తులు కోరారు. భక్తులకు ఉచిత అన్న ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రమౌళి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాటు సారా కేంద్రాలపై పోలీసులు దాడులు

విశాలాంధ్ర – సోమల: సోమల మండలం లో తమ్మినాయనిపల్లి గ్రామ పరిధిలో గల పేగల వారి పల్లి సమీపంలో ని అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీ కేంద్రాలపై రాబడిన సమాచారం మేరకు సోమల పోలీసులు ఎస్.ఐ.నరసింహులు ,సిబ్బంది ఆదివారం దాడులు నిర్వహించారు.. ఈ దాడుల లో నాటు సారా తయారీ కి ఉంచిన 750 లీటర్ల ఊట ను ధ్వంసం చేసారు. అనంతరం అమ్మకానికి సిద్ధంగా ఉంచిన 25 నాటు సారా ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు రాకను గమనించిన నిందితుడు పరారీ ఐనట్లు ఎస్.ఐ.నరసింహులు తెలిపారు. త్వరలో నిందుతుని పట్టుకొంటామ ని తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

టిడిపి నుండి వైసిపి లోకి భారీ చేరికలు

విశాలాంధ్ర –పెద్దపంజాణి : టీడీపీ నుండి వైసిపి లోకి ఆదివారం ఎమ్మెల్యే వెంకటేగౌడ సమక్షంలో భారీగా చేరినారు.ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ….. వైసిపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు జనాలకు చాలా మంచి జరిగిందని కావున తామందరూ టిడిపిని వీడి వైసీపీలోకి చేరుతున్నట్లు మళ్లీ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని కావున వారు పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పెద్దపంజాణి మండలంలోని రాయలపేట పంచాయతీ, తయారమ్మ వీధి నుండి 36 కుటుంబాలు, కొలత్తూర్ నుండి నగరాజ రెడ్డి, ను వీడి మళ్ళీ సొంత గూటికి కి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రెడ్డప్ప, వైస్ ఎంపీపీ జీడీ బాబు లతోపాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు

వైసీపీలో చేరనున్న

నూతన కాలువ శ్రీనాథ్ రెడ్డి దంపతులు

విశాలాంధ్ర–పుంగనూరు: –తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు పుంగనూరు నియోజకవర్గంలో 50 సంవత్సరాలుగా టిడిపి పార్టీ తరఫున ప్రాతినిధ్యం వహించిన స్వర్గీయనూతన కాలువ రామకృష్ణారెడ్డి కుమారుడు శ్రీనాథ్ రెడ్డి కోడలు అనూష రెడ్డి ఇరువురు టిడిపి పార్టీలో ఉండి అనేక పదవులు అనుభవించడంతోపాటు 2019 ఎన్నికల్లో పుంగనూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా అనుష రెడ్డి పోటీ చేసి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 40 వేల ఓట్లతో ఓడిపోవడం జరిగింది నియోజవర్గ బాధితులు అనుష రెడ్డి నుండి చల్ల బాబు రెడ్డికి ఇవ్వడంతోఅప్పటినుండి పార్టీలోనే ఉన్నప్పటికీ నియోజవర్గంలో జరిగే పార్టీ కార్యక్రమంలో పాల్గొనలేదు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిర్వహించే కార్యక్రమాల్లో మాత్రం అప్పుడప్పుడు కనబడుతూ ఉండేవారు అయితే మీరు పలమనేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మాజీ మంత్రివర్యులు అమర్నాథ్ రెడ్డి తమ్ముడు మరదలు కావడం విశేషం అయితే వైసిపిలో చేరడానికి ఆదివారం రోజున రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నివాసంలో ఆయనతో సమావేశం కావడం జరిగింది దాదాపు వైసీపీలో చేరుతారని ప్రచారం ముమ్మరం కావడం ముహూర్తం కూడా ఖరారు అయిందని ఎక్కడ చూసినా గుసగుసలు ఇనుపరుస్తున్నాయి ఏదేమైనా 50 ఏళ్ల చరిత్ర ఉన్న నూతన కాలువ కుటుంబం నుండి వైసిపిలో పోవడం వలన టిడిపికి గొడ్డలి పెట్టు లాంటిదే నని ఎక్కడ చూసినా పార్టీ నాయకులు శ్రేణులు పేర్కొనడం జరిగింది.

ఆదరించండి అభివృద్ధి చేస్తాం

వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

విశాలాంధ్ర–వెదురుకుప్పం: మీ ఇంటి ఆడపడుచును ఆదరించండి అభివృద్ధి చేస్తానని డిప్యూటీ సిఎం నారాయణ స్వామి కుమార్తె జీడీ నెల్లూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు.ఆదివారం పెనుమూరు మండలంలోని గంగు పల్లి,సాతంబాకం పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాదిస్తుందని జగనన్న మరోసారిముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు.జీడీ నెల్లూరు లో డిప్యూటీ సిఎం గా తన తండ్రి నారాయణ స్వామి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తనను ఆదరిస్తాయని అన్నారు.ఈసారి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కే విజయకుమార్ రెడ్డి,దయాసాగర్ రెడ్డి,కమలాకర్ రెడ్డి,దూది మోహన్, దేవరాజులు రెడ్డి,లోకేష్ రెడ్డి,మనోహర్,నవీన్ రెడ్డి,దాము తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కోదండరాముని

తెప్పోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర–తిరుపతి: తిరుపతి శ్రీకోదండరామస్వామి తెప్పోత్సవాలు ఆదివారం శ్రీరామచంద్ర పుష్కరిణిలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు.శ్రీ సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తులను రామచంద్ర పుష్కరిణికి వేంచేపు చేశారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు తెప్పోత్సవం నిర్వహించారు. విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై సీతారామ లక్ష్మణులు ఆశీనులై ఐదుచుట్లు తిరిగి భక్తులను అనుగ్రహించారు.ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బావిలో పడి విద్యార్థి మృతి

విశాలాంధ్ర–తొట్టంబేడు: ప్రమాదవశాత్తు బావిలో పడి తరుణ్ సాయి(15) అనే బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం తొట్టంబేడు మండలం చిట్టత్తూరులో జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ నగర్ కు చెందిన హరి, మాధవి దంపతుల కుమారుడు తరుణ్ సాయి సరస్వతిబాయి పురపాలక సంఘం పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదివే వాడు. సెలవు దినం కావడంతో తన అమ్మమ్మ జయమ్మ స్వగ్రామమైన చిట్టత్తూరు వెళ్లాడు. అమ్మమ్మ ఇంటి వద్ద నుంచి పొలం వద్దకు వెళ్లాడు. అక్కడ ఓ బావి గట్టున నిలబడి ఉండగా… మూర్ఛ రావడంతో నీళ్లలో పడిపోయాడు. ఇది గమనించి స్థానికులు అతనిని బయటకు తీసేలోపే మృతి చెందాడు.

24న కాంగ్రెస్ అభ్యర్థి బివిఎం శివశంకర్ నామినేషన్

(మొదటి పేజీ తరువాయి) వెళ్ళిస్తానన్నారు. అదేవిధంగాకాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరూ సొంతగూటికి చేరుకోవాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనేది ప్రతి ఒక్కరి పార్టీ అని తెలిపారు. కోలార్ ఎమ్మెల్యే డాక్టర్ కొత్తూరు మంజునాథ్ తనకు వరసకు మామ అయినా తనను గురువుగానే భావిస్తానని ఆయన సహకారంతోనే తనకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీటు దక్కిందన్నారు. త్వరలోనే ఏపీ పిసిసి అధ్యక్షురాలు షర్మిల, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పలమనేరు పట్టణానికి రానున్నారు. ఆరోజు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తానన్నారు. ఇన్ని రోజులుకాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేనందువలన ప్రజల సమస్యలనుఎవరికి తెలపాలి.అని ఎదురుచూస్తున్నారు. మీరే మా దేవుడు అంటూ గ్రామాల్లోని ప్రజలుకొనియాడుతున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగరాజ్, ఫైరోజ్, దొరస్వామి, సుబ్రహ్మణ్యం, సుధాకర్, సిపిఐ నాయకులు సుబ్రహ్మణ్యం,మంజునాథ్,తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర–వెంకటగిరి: డక్కిలి మండలం పలుగోడు పంచాయతీ లోని సురవాయిపాలెం,ఎస్సీ కాలనీ, తిమ్మాయపాలెం ఎస్సీ కాలనీ,మోపూరు రోడ్డు నక్కల కాలనీ లో తిరుపతి జిల్లా వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ బోర్డ్ చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ వైస్సార్సీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థినేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ పార్టీ ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డక్కిలి మండల పలుగోడు నాయకులు.ప్రజలకు మరింత సంక్షేమం,లి లిఅభివృద్ధి అందాలంటే మరొకసారి జగనన్నను ఆశీర్వదించాలిఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99.5 శాతం నెరవేర్చిన ఘనత కేవలం సీఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కింది.ఇంటింటికి ప్రచార ఎన్నికల కార్యక్రమం చేపడుతూ ఫ్యాన్ గుర్తు కి ఓటు వేసి వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే గానేదురుమల్లి రాంకుమార్ రెడ్డి గారికి, తిరుపతి జిల్లా పార్లమెంట్ సభ్యులుగామద్దెల గురుమూర్తి అలాగే జగన్ మోహన్మోహన్ రెడ్డి గారికి ముఖ్యమంత్రిగా అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సమిష్టిగా పనిచేద్దాం -పులివర్తి నానిని గెలిపిద్దాం

ఆత్మీయ సమావేశంలో డాలర్ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర– తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ పులివర్తి నాని గెలుపుకు సమిష్టిగా కష్టపడి పనిచేసి గెలిపిద్దామని టిడిపి నేత, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్ దివాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం తిరుపతి రూరల్ మండల పరిధిలోని కాలూరు కూడలిలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో టిడిపి జనసేన బిజెపి నాయకులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక దిక్సూచి లాంటి వ్యక్తిని, యువత మేల్కొని టిడిపికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.పదేళ్ల చెవిరెడ్డి పాలనలో చంద్రగిరి నియోజకవర్గం 20ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం….భూకబ్జాలు మట్టి,ఇసుక,మాఫియా,భూ కబ్జాలు ఎక్కువ అయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ నేను కూడా రెడ్డి కులస్థురాలుని రెడ్డి కులస్తులు అందరూ కూడా గొప్ప మనసుతో నా భర్త పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నానిని) మే 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దేవర మనోహర్ మాట్లాడుతూ చంద్రగిరి కోటపై టిడిపి జెండా ఎగరవేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు.

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా విజయవంతం చేయాలి: జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట : సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో 121-సూళ్లూరుపేట నియోజక వర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ హెల్ప్ డెస్క్ లను, ఈవిఎం ఇంటీరిమ్ స్ట్రాంగ్ రూం తదితర ఎన్నికల సంబంధిత అంశాలను కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తనిఖీ చేసి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 ను ప్రశాంతంగా సజావుగా పారదర్శకంగా నిష్పక్షికంగా నిర్వహించేందుకు అందరూ సమిష్టిగా కలిసి పనిచేయాలని పేర్కొన్నారు.సూళ్లూరుపేట పట్టణం నందు ఆర్ఎంఎస్ఎ నిధులతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎం ఇంటీరిమ్ స్ట్రాంగ్ రూం ను, రికార్డ్ ను పరిశీలించారు. ఈవిఎం కమిషనింగ్ కు ఏర్పాట్లపై సూచనలు చేస్తూ రాజకీయ పార్టీల సమక్షంలో సిసిటివి, వీడియోగ్రఫీ ఏర్పాటు తో పక్కా బందోబస్తు నడుమ చేపట్టాలని ఆదేశించారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ఏర్పాట్లపై సమీక్షించారు. ఇదే ప్రాంగణంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందికి ఇచ్చే శిక్షణ స్థానాలను ఎంపిక చేసుకుని మాస్టర్ ట్రైనర్లచే పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అలాగే ఎన్నికల సామాగ్రి అందిన వాటిని సరిచూసుకోవాలని తెలిపారు. సెక్టర్ అధికారులకు, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర బృందాలకు వాహన ఏర్పాటు చేశామని ఈఆర్ఓ గారు కలెక్టర్ కు వివరించారు.అనంతరం సూళ్లూరుపేట తహశీల్దార్ కార్యాలయం ను సందర్శించి ఈఆర్ఓ చంద్రముని, సయ్యద్ ఇక్బాల్, మునిసిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, సూళ్లూరుపేట తాసిల్దార్ గోపాలకృష్ణ, డిఎస్పీ తదితర అధికారులతో కలిసి ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా పారదర్శకంగా నిష్పక్షికంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అలాగే ఇరకం, ఇరకంకుప్పం 291, 292 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సన్నద్ధత ప్రణాళికలు ఉండాలని సూచించారు. సెక్టరల్ అధికారులు ఎంత సక్రమంగా ఎన్నికల విధులు నిర్వర్తిస్తే అంత మంచిగా ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతాయని, వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు ఏర్పాటు, పోలింగ్ సిబ్బందికి ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో షెడ్, త్రాగునీరు, ర్యాంపులు, వీల్ చైర్స్ ఏర్పాటు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అందరు అధికారులు సమన్వయంతో పని చేసి సార్వత్రిక ఎన్నికలు 2024 ను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

మోహిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

విశాలాంధ్ర – పాకాల : మే నెల 13వ తేదీ జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చంద్రగిరి నియోజకవర్గ వైకాపా అభ్యర్థి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం పాకాల మండలంలోని సామి రెడ్డి పల్లె గ్రామపంచాయతీలో ధ్యానేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా సామిరెడ్డిపల్లి, సామిరెడ్డిపల్లి హరిజనవాడ, తోటపల్లి ,కోనపరెడ్డిపల్లి ,కోనపరెడ్డిపల్లి హరిజనవాడ , బండ పాకాల ,బండ పాకాల హరిజనవాడ, హసన్ పురం లలో ఇంటింటికివెళ్లి వైకాపా పాలనలో జరిగిన అభివృద్ధి ,అందిన సంక్షేమ పథకాల ను ప్రజలకు వివరించారు.జగనన్న ప్రభుత్వం చేసిన మేలు, చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ మే నెల 13వ తేదీ జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలోఅఖండ మెజారిటీతో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తన సోదరుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా చేసిన అభివృద్ధి పనులు యదావిధిగా కొనసాగించేందుకు మోహిత్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని తండ్రికి తగ్గ తనయునిగా జనంతో మమేకమై ప్రజల కష్టాల్లో పాలుపంచుకునేందుకు వచ్చిన మోహిత్ రెడ్డిని మీ బిడ్డగా ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర సరిహద్దు గ్రామంలో వైసిపి ప్రచారం ప్రారంభం

జగనన్న కోసం తడ మండలం సిద్ధం

విశాలాంధ్ర-తడ: ఆంధ్ర తమిళనాడు రాష్ట్ర సరిహద్దు పంచాయతీ అయిన రామాపురం పంచాయతీలో ఆదివారం వైయస్ఆర్సీపీ తడ మండల పార్టీ ఆధ్వర్యంలో జగనన్న కోసం మా తడ మండలం సిద్ధమంటూ ప్రచారాన్ని చేపట్టారు సూళ్లూరుపేట శాసన సభ్యులు శ్రీ కిలివేటి సంజీవయ్య గారి ఆదేశాల మేరకుతడ మండల కన్వీనర్ మరియు తడ సర్పంచ్ కెళవి ఆర్ముగం గారి ఆధ్వర్యంలో మా తడ మండలం సిద్ధం జగనన్న కోసం సంజీవన్న గెలుపు కోసం ఎన్నికల ప్రచారాన్ని ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తడ మండలంలోని రామాపురం గ్రామ పంచాయతీల్లో ఉన్నటువంటి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికెళ్లి జగనన్న చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పాలన తిరిగి కొనసాగించుకోవాలంటే మే 13 న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి సూళ్లూరుపేట శాసనసభ్యులుగా కిలివేటి సంజీవయ్యని తిరుపతి పార్లమెంటు అభ్యర్థిగా గురుమూర్తిని అఖండ మెజారిటీతో గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రి గా మరోసారి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొళవి రఘు రెడ్డి , జే సీ ఎస్ కన్వీనర్ సుందర్ రెడ్డి , మాజీ ఏ ఎం సీ చైర్మన్ మారం రెడ్డి కృష్ణా రెడ్డి , ఏ ఎం సీ వైస్ చైర్మన్ నాగరాజు రెడ్డి , తడ మండల వైస్ కన్వీనర్లు నందా రెడ్డి , మెలవాయల రమేష్ రెడ్డి ,తడ మండల వైఎస్ఆర్పీ సేవాదళ్ అధ్యక్షులు శ్రీనివాసులు , వైస్ ఎంపీపీ రమేష్ , తడ మండల మా జీ బీసీ సెల్ అధ్యక్షులు మునస్వామీ రెడ్డి ,తడ మండల యూత్ ప్రెసిడెంట్ తిరుమల రెడ్డి ,పూడి సర్పంచ్ పరమశివం , బీవీ పాళ్యం సర్పంచ్ కోడి ప్రకాష్ , వేనాడు వాసు మొదల్యార్ , స్థానిక రామాపురం ఎంపీటీసీ సుధాకర్ , సీనియర్ నాయకులు రాధ కృష్ణ , ఇరకం ఎంపీటీసీ మణి , పెరియవెట్టు సర్పంచ్ చిన్నప్పన్ , తడ మండల ప్రచారం అధ్యక్షులు మురుగన్ రెడ్డి , తడ కండ్రిగ బూత్ కన్వీనర్ సచివాలయం కన్వీనర్ సుబ్బారావు , హుస్సేన్, జయకుమార్ రెడ్డి ,గృహ సారథులు, సచివాలయం కన్వీనర్ లు, బూత్ కన్వీనర్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు

అగ్నిమాపక సిబ్బందికి త్రైత సిద్ధాంత

క్యాలెండర్ పంపిణీ

విశాలాంధ్ర – పాకాల : పట్టణంలోని అగ్నిమాపక ఉన్ ఉన్నార్యాలయ సిబ్బందికి ఆదివారం ప్రబోధానంద సమితి సభ్యులు మాధవ త్రైత సిద్ధాంత క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించడం జరిగిందని ,తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీల ను పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఇన్చార్జి విశ్వనాథ్, కానిస్టేబుల్ నరేంద్ర, రాజేంద్ర బాబు , హోం గార్డు శ్రీనివాస్, ఫైర్ ఇంజన్ డ్రైవర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకహోదా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు

కాంగ్రెస్ పార్టీకే సాధ్యం: డాక్టర్ కెపిఎస్ వాసు

విశాలాంధ్ర - చంద్రగిరి: రాష్ట్రానికి ప్రత్యేక హోదా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కెపిఎస్ వాసు తెలిపారు. స్తబ్దతగా ఉండిన కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంతో ఊపందుకుందని చంద్రగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటును ముద్రించి చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రగిరి కోటలో జెండా ఎగురు వేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో ఆదివారం సాయంత్రం బైపాస్ రహదారి నుండి బస్టాండ్ వరకు భారీ ఎత్తున పట్టణం దద్దరిల్లే విధంగా భారీ ర్యాలీ నిర్వహించారు. రామన్న సాధారణ ఎన్నికల్లో హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటును ముద్రించి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడిదల రాజేంద్ర, మండల మహిళా అధ్యక్షురాలు ఉషా రెడ్డి, ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు ఖలీల్ భాషా, సాయి చంద్రిక, రాజకుమారి, ప్రమోద్ కుమార్, ముని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర – గూడూరు : వేసవి కాలంలో వృద్ధులు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీనియర్ రొటేరియన్, పట్టణ ప్రముఖ వైద్యుడు డాక్టర్ జనార్ధన్ రెడ్డి వృద్ధులకు సూచించారు. ఆదివారం గూడూరు పట్టణంలోని డివిఆర్ కమ్యూనిటీ హాల్ లో సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సిఆర్. రెడ్డి ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తమకు కలిగినంతలో పేదలకు సాయం చేయాలన్న ఉద్దేశంతో సింహపురి రెడ్డి, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సిఆర్ రెడ్డి ఆసరా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. సంక్షేమ సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని సజావుగా జరుపుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. వేసవికాలంలో వృద్ధులు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ధనుంజయ రెడ్డి, ప్రజేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

విశాలాంధ్ర-కోట : రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు.కోట పట్టణ పరిధిలోని ఎన్.సి.ఆర్ నగర్ లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవానికి ఈ సంక్షేమం అలాగే రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గెలిపించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు ద్వారా రాష్ట్రంలో అరాచకపాలనను తరిమి కొట్టి సుస్థిర పాలన కోసం కూటమి అభ్యర్థులకు తమ ఓటువేసి గెలిపించుకోవాలని కోరారు.అనంతరం ఇంటింటా తిరుగుతూ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సర్వోత్తమ్ రెడ్డి,జలీల్ అహ్మద్,కోకర్ల మధుయాదవ్,కందల బాలకృష్ణ యాదవ్,ఎంపీటీసీలు షంషుద్దీన్,దారా సురేష్,తూపిలి రాధాకృష్ణారెడ్డి, పోలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

పది మద్యం సీసాలు స్వాధీనం

విశాలాంధ్ర-కోట: కోట మండలం విద్యానగర్ లో గిరిబాబు అనే వ్యక్తి వద్ద పది మద్యం సీసాలను ఎస్సై నాగబాబు,సిబ్బంది ఆదివారం దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిర్వాహకుడుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు.

ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కోట: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శంకరయ్య పిలుపునిచ్చారు. కోట,దాదరయ్యగుంట సెంటర్లలో ఆదివారం ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వజ్రాయుధం వంటి తమ ఓటుహక్కును సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సచివా లయ సిబ్బంది,గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

జోరుగా అక్కరపాకలో టీడీపీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర–దొరవారి సత్రం: దొరవారిసత్రం మండలం పరిధిలోని అక్కరపాక గ్రామంలో ఆదివారం జోరుగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేపట్టారు. టీడీపీ పంచాయితీ అధ్యక్షులు సన్నారెడ్డి సుధాకర్ రెడ్డి, బూత్ కన్వీనర్ సొట్ట సుధాకర్ ఆధ్వర్యంలో పలువురు వివిధ పార్టీలనుండి తెలుగుదేశం పార్టీలో చేరి కండవలు కప్పి ఇంటింటా ప్రచార కార్యక్రంలో పాల్గొని సంపూర్ణ మద్దతు ఇచ్చారు. వైసీపీ అరాచకం పాలనకు అడ్డుకట్టుగా మేముసైతం అంటూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అఖండ విజయం కోసం కృషి చేయాలని సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. టీడీపీ పార్టీకి బీజేపీ, జనసేన పార్టీ నాయకులు మద్దతు ఇవ్వడంతో టీడీపీ పార్టీ ఇంటింటా ప్రచారం హోరెత్తింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పంచాయితీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేసి

రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయండి

- పల్లనేని, గౌస్ బాషా

విశాలాంధ్ర – చంద్రగిరి: అన్ని రంగాల ప్రజలను దోచుకుని పీడిస్తూ రాక్షస పాలన సాగిస్తున్న వైకాపా జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించి రాష్ట్రానికి బంగారు భవిష్యత్తును అందించే నారా చంద్రబాబు నాయకత్వంలోని సైకిల్ గుర్తుకు ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇంటికి సాగనంపాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పల్లనేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి మండలం ముంగిలి పట్టు గ్రామ పంచాయతీ, మరియు ఎస్సీ కాలనీ బోడింబాయి గ్రామాల్లో వారి ఆధ్వర్యంలో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం ద్వారా ఎన్డీయే నాయకులు కార్యకర్తలతో కలసి ప్రజలకు కరపత్రాలను అందిస్తూ తెదేపా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణనాయుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు యస్ గౌస్ భాషాల ఆధ్వర్యంలో మహిళా నాయకురాళ్ళు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శాసన సభ్యులు చెవిరెడ్డి యువతను పెడదోవ పట్టించి ఆయన స్వార్థ ప్రయోజనాలకు వాడు కొంటూ యువత జీవితాలను సర్వనాశనం చేస్తున్నట్లు ఆరోపించారు. మాట తప్పను మడమ తిప్పను అన్న జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని దయ్యపట్టారు. మండల ప్రధాన కార్యదర్శి కె.ప్రవీణ్ రాయల్, రాష్ట్ర రైతు నాయకుడు శివకోటేశ్వర రెడ్డి, తుడా మాజీ డైరెక్టర్ యం. బాలకృష్ణమూర్తి నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ లు వడ్లమూడి దిలీప్ కుమార్ నాయుడు, సింగు సుధా, సుబ్బమ్మ , మఠంపల్లి హరి, శ్రీహరి నాయుడు, ప్రకాష్ నాయుడు, లోకాద్రి నాయుడు, కేసీ నాయుడు, ఢిల్లీ బాబు, సాగర్, చందు, రాము, వేణు, మునికృష్ణ, రమేష్, వెంకటాద్రి, నవీన్, శాంతి కుమార్, మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శరవణభవ మల్లికాంబ ఆశ్రమంలో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర–నాయుడుపేట రూరల్ : నాయుడుపేట మండల పరిధిలోగల షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతం స్వర్ణముఖి నది తీరంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శరవణభవ మల్లికాంబ ఆశ్రమంలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ రంగనాథ్, శ్రీలక్ష్మి , తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు సుమిత్ర కృష్ణ, అమాస కుటుంబ సభ్యులు కలిసి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో చెన్నై శంకర్ నేత్రాలయ వైద్య నిపుణురాలు వెంకట ముని కంటి పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా నెల్లూరుకు చెందిన హోమియో వైద్యులు రంగనాథ్, శ్రీ లక్ష్మి గ ఆయుర్వేద హోమియో వైద్య పరీక్షలు నిర్వహించి భక్తులకు హోమియో మందులు అందజేశారు. అనంతరం ఊపిరితిత్తులు, శ్వాస కోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ సుమిత్ర కృష్ణ భక్తులకి వైద్య సలహాలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మంది పైగా ప్రజలు పాల్గొని వైద్య సేవలు వినియోగించు చుకున్నారు. ఆశ్రమ నిర్వాహకులు అమాస శివ నారాయణ, రామ్ నారాయణ, అమాస కుటుంబ సభ్యులు వైద్య శిబిరంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

తిరుపతిలో జనసేన, బిజెపి జెండాలు ఎగరాలి: ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర–తిరుపతి: బలిజ సామాజిక వర్గం ఐక్యంగా పవన్ కళ్యాణ్ ను బలపరిచి తిరుపతి ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు గెలిపించడంలో కీలక పాత్ర పోషించాలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయలసీమలో ఒక్క సీటు కేటాయించకుండా బలిజలను అవమానించదని ఆయన ఆరోపించారు. బలిజ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో బలిజల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తిరుపతిలోని బలిజలు పెద్దయెత్తున హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమావేశంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పార్లమెంట్ సభ్యులు వరప్రసాద్ లను సభ్యులకు బాస్ అధ్యక్షులు మఠం సురేష్ బాబు పరిచయం చేశారు. తెలుగుదేశం బిజెపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాయలసీమలో ఒక్క టికెట్ కూడా బలిజలకు ఇవ్వకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవమానించారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం బలిజ భవన్ లకు స్థలం కేటాయింపుతో పాటు నిధులు కేటాయించినా ఒక్క ఇటుక కూడా పేర్చలేదని ఆయన విమర్శించారు. తిరుపతిలో బలిజ భవన్ కు కేటాయించిన స్థలంలో ఐదు సెంట్లు ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పిఏ ఆక్రమించాడని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే బలిజ భవన్ నిర్మాణం చేపట్టి వెంటనే పూర్తిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. బలిజ సామాజికవర్గం అతి పెద్ద సామాజికవర్గంగా ఉన్నా పదవుల కేటాయింపులో వివక్షకు గురవుతోందని తిరుపతి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి వరప్రసాద్ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రెడ్డి సామాజికవర్గంకు తప్ప ఎవరికి ప్రాధ్యత దక్కలేదని ఆయన చెప్పారు. బలిజ సామాజికవర్గం ఐక్యంగా నిలిచి ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత ఏఎం రత్నం, జనసేన ప్రధానకార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, దాసరి రాము, ఊక విజయ్ కుమార్,డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జేబి శ్రీనివాస్, క్రికెట్ విజయ్, సరిత నాగరాజు, డాక్టర్ కరుణానిధి,కంచి ప్రకాష్, ముక్కు సత్యవంతుడు, సామంచి శ్రీనివాస్, ఆరణి పురుషోత్తం, సోమల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల నాయకులకు నేదురుమల్లి దిశా నిర్దేశం

విశాలాంధ్ర–వెంకటగిరి: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలిపే లక్ష్యంగా జగనన్న మళ్లీ సీఎం చేసుకునే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి రూరల్ మండలం నాయకులకు సూచించారు. నేదురుమల్లి నివాసం లోని భవనంలో వెంకటగిరి రూరల్ నేతలతో సమీక్షించారు. గ్రామాల్లో ప్రతి ఒక్క వైఎస్ఆర్ సీపీ కార్యకర్తను సమన్వయం చేసుకొని ఎన్నికలను నిర్వహించాలన్నారు. ఎన్నికలకు మూడు వారాల సమయం మాత్రమే ఉందని ఈ మేరకు ప్రతి ఒక్కరు పార్టీ కోసం శ్రమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ బూతులు గత పోల్ కన్నా అత్యధిక శాతం ఫ్యాన్ గుర్తుకు ఓట్లు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కలిమిలి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వెంకటగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి కి 38 వేళ్ళ ఓట్లు మెజార్టీ వచ్చిందని ఈ ఎన్నికల్లో అంతకుమించి మెజార్టీతో నేదురుమల్లి రామన్నను గెలిపించు కుందామని సూచించారు. గ్రామాల్లో ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని తెలియజేశారు.

ఇటీవల మరణించిన వైసీపీ నాయకుల కుటుంబాలను

పరామర్శించిన రాజలక్ష్మి

విశాలాంధ్ర–వెంకటగిరి : వెంకటగిరి రూరల్ మండలంలో చిలకంపాడు గ్రామపంచాయతీలో నేదురుమల్లిఅభిమాని , వైఎస్ఆర్సిపి నాయకులు పల్లె పల్లి విజయకుమార్ ఇటీవల మరణించినారు అని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. అనంతరం వారితో మాట్లాడుతూ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని వారి కుటుంబానికి భరోసా ఇచ్చిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి నేదురుమల్లి రాజలక్ష్మమ్మ ఆ ఊరి ప్రజలు రాజలక్ష్మమ్మ ఆ ఊరికి వచ్చిన సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం కుర్జగుంట గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు రంగినేని వెంకటరమణ నాయుడు ఇటీవల మరణించినారు అని తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సైకిల్ చెంతకు వైసీపీ బడా నేతలు

పులివర్తి నాని గెలుపుకు కృషి, గెలిపిస్తామని ధీమా

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి భారీ షాక్ తగిలింది. తిరుపతి రూరల్ మండలంలోని వైసీపీ సీనియర్ నేతలు, ప్రముఖులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. వైసీపీ సీనియర్ నాయకులు రమణ, చంద్రగిరి మాజీ జెడ్పీటీసీ సరిత రమణమూర్తి, తిరుపతి రూరల్ మండలం మార్కెట్ యార్డు ఛైర్మన్ వీరపల్లి గణపతి నాయుడు, శ్రీనివాసపురం వైస్ సర్పంచ్ బి.సునీల్, యువకులు శ్రీకాంత్, జనార్ధన్, భరత్, శ్రీను, సీనియర్ నేత వెంకట్ వేముల, ప్రసాద్ లు, పుదిపట్ల కు చెందిన రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ సర్పంచ్ బడి సుధాయాదవ్, మల్లంగుట పంచాయితీకి చెందిన వైసీపీ సింగిల్ విండో డైరెక్టర్ మునికృష్ణా రెడ్డి, సాయినగర్, పుదిపట్ల ఎంపీటీసీలు పూతలపట్టు వినోద్ కుమార్, మణ్యం శ్రీకాంత్, పుదిపట్ల వైస్ సర్పంచ్ మునిరత్నం నాయుడు, వైసీపీ సీనియర్ నేత ఎస్. ధనంజయ రెడ్డి, మల్లంగుట మాజీ సర్పంచ్ దిలీప్, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జిల్లా నాగార్జున యాదవ్, అమీర్ ఖాన్, సరేంద్ర, తేజ, సాయి ఆదివారం చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో ఉండవల్లి లోని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబ పాలన, ఒంటెద్దు పోకడలతో విసిగివేసారే టీడీపీలో చేరుతున్నామని వారు అంటున్నారు. పార్టీ జెండా మోసినవారికి ప్రాధాన్యం, గుర్తింపు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందరూ పులివర్తి నాని గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ జెండాను చంద్రగిరి కోటపై రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలు అజెండా కావాలి

సిపిఎం ఎన్నికల ప్రణాళిక విడుదల



విశాలాంధ్ర– పలమనేరు: రాష్ట్రంలో ఏకకాలంలో అసెంబ్లీకి పార్లమెంట్ కి మే 13న ఎన్నికల జరుగు తున్నాయి. ఈ ఎన్నికలలో ప్రజల అజండా ముందుకు రావాలి. పదేళ్ల బిజెపి పాలనలో రాష్ట్రానికి హాని తప్ప మేలు జరగలేదు. ఐదేళ్ల టిడిపి మరో ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు. పైగా ప్రజలపై భారాలు వేశారు. అధిక ధరలు, నిరుద్యోగం, విద్యా, వైద్యం ,భూమి, ఉపాధి కనీస వేతనాలు కరువు వంటి సమస్యను ప్రజలను పీడిస్తున్నాయి అందుచేత జనం ముందుకు ప్రజల అజెండాతో సిపిఎం ముందుకు వస్తున్నది. జిల్లాలో సిపిఎం బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.పలమనేరు అభ్యర్థి శివశంకర్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు ఓబుల్ రాజు, సురేంద్ర, భువనేశ్వరి, గిరిధర్ గుప్తా, నాయకులు ధనలక్ష్మి, లక్ష్మయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా హాథీరాం బావాజీ విగ్రహ ప్రాణప్రతిష్ఠ

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం వేదాంతపురంలో నూత నంగా నిర్మించిన ఆలయంలో శ్రీవెంకటేశ్వర స్వామి ప్రియ భక్తుడు హాథీరామ్ బావాజీ విగ్రహ ప్రాణప్రతిష్ఠ శాస్త్రోక్తంగా నిర్వహిం చారు.ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ బూక్యా.శివనాయక్ ఆధ్వర్యంలో అర్చకులు ఉదయం విగ్రహానికి అభిషేకం చేశారు. గణపతిపూజ, నవగ్రహ, మృత్యుంజయ హోమం నిర్వహించారు. వైదిక కార్యక్రమాలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ శివనాయక్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రప్రథమంగా తిరుపతికి సమీపంలో వేదాంతపురం వద్ద రూ.5 కోట్లతో హాథీరామ్ బావాజీ ఆలయంను నిర్మించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివనాయక్, కుసుమహరినాయక్, హరిబాబు, ప్రసాద్, కిషోర్, చలపతి, ప్రభాకర్‌నాయక్‌లు పాల్గొన్నారు.

చంద్రబాబుకు జన్మదిన

శుభాకాంక్షలు తెలిపిన సీబీన్ ఫోరం సభ్యులు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని సీబీన్ ఫోరం టీం సభ్యులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కొద్ది రోజులు క్రితం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అక్రమ అరెస్ట్ చేయించిన దేవస్థానం ఉద్యోగి ఉన్నం వినీష్ చౌదరికి చంద్రబాబు నాయుడు ధైర్యం చెప్పి, నీ ఉద్యోగంకి అధైర్యపడవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సీబీన్ ఫోరం ఆంధ్రప్రదేశ్లో రాబోతున్న ఎన్నికలో 36 రిజర్వ్ నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారం కొరకు చేస్తున్న ఆక్టివిటీస్ని చంద్రబాబుకు సీబీన్ ఫోరం సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా టీమ్ సభ్యులను చంద్రబాబు అభినందించి, సూచనలు ఇచ్చారు. నియోజకవర్గంలోని అందరిని కలుసుకొని, పార్టీ గెలుపుకోసంసమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ అమర్, సీబీన్ ఫోరం అధ్యక్షురాలు సుమిత, సీబీన్ ఫోరమ్ సభ్యులు సుమన్ వాసిరెడ్డి, ప్రసన్న, ఉన్నం వినీష్ చౌదరి, వంశీ వాసిరెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే

నాయీ బ్రాహ్మణుల సాధికారత సాధ్యం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: నాయీ బ్రాహ్మణుల సాధికారత తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుతోనే సాధ్యమని ఆ పార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ చెప్పారు. చంద్రబాబు నాయుడు ఇటీవల విడుదల చేసిన బీసీ డిక్లరేషన్ లో నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి ప్రకటించిన హామీ లను వివరిస్తూ ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని నాయీ బ్రాహ్మణులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి బలపరచిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఓట్లు వేసి అఖండ విజయాన్ని అందించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నాయీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ ఏ.గోపి, కో-కన్వీనర్ డి.కృష్ణమూర్తి, మహేంద్ర, రమేష్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, మహేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి తీర్థం పుచ్చుకున్న ఇసనాక శ్రీవాణి

విశాలాంధ్ర – సూళ్ళూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు గ్రామానికి చెందిన మాజీ శ్రీ చెంగాలమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ ఇసనాక హర్షవర్ధన్ రెడ్డి సతీమణి ఇసనాక శ్రీవాణి నియోజకవర్గ బిజెపి నాయకులు వాకాటి నారాయణరెడ్డి, మాజీ మంత్రి పరసారత్నం, టిడిపి ఐదు నియోజకవర్గాల సమన్వయకర్త కొండేపాటి గంగా ప్రసాద్ సమక్షంలో మాజీ

అవినీతి సామ్రాట్ బియ్యపు మధు:టీడీపీ నేతల ఆరోపణ

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి అవినీతి సామ్రాట్ అని టీడీపీ నేతలు పలువురు ఆరోపించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్లో ఆదివారం మీడియాతో మాట్లాడారు. మొదట శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అంటేనే శ్రీకాళహస్తి అభివృద్ధి గుర్తుకు వస్తుందని అదే మధుసూదన్ రెడ్డి అంటే అవినీతి గుర్తుకు వస్తుందన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మిన్నల్ రవి మాట్లాడుతూ బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తి మున్సిపాలిటీని నాశనం చేశారన్నారు. కనీసం చెత్త ఎత్తే దిక్కు కూడా లేదని విమర్శించారు. ఆయన అనుచరుడు హేమంత్ రెడ్డి ఎమ్మెల్యే మద్యం అమ్మడం ద్వారా రూ.8 కోట్లు కొట్టేసినట్లు చెప్పారన్నారు. సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు మాట్లాడుతూ మధుసూదన్ రెడ్డి అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. మరో సీనియర్ నేత తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గోపాలకృష్ణారెడ్డిని విమర్శించే స్థాయి మధుకి లేదన్నారు. ఒక్క అవకాశం పేరుతో గెలిచి ప్రజల రక్తం తాగుతున్నాడని విమర్శించారు. పార్లమెంటు ఎస్టీ విభాగం అధ్యక్షులు సుబ్బయ్య మాట్లాడుతూ... మధుసూదన్ రెడ్డికి బొజ్జల కుటుంబాన్ని విమర్శించే స్థాయి లేదన్నారు. ఎస్సీ, ఎస్టీలను హింసించిన ఘనత ఒక్క మధుసూదన్ రెడ్డికే దక్కిందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దశరథాచారి మాట్లాడుతూ... మధుసూదన్ రెడ్డి ఒక కబ్జా దారుడని... అవినీతి అక్రమాలకు పరాకాష్ట అన్నారు. గోపాలన్న పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. పద్మావతి మెడికల్ కాలేజీ తెచ్చింది గోపాలన్న అని తెలిపారు .రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గాదిపాకుల గోపినాథ్ మాట్లాడుతూ... మధుసూదన్ రెడ్డికి దళితులంటే కోపమని... దళితులపైనే అట్రాసిటీ కేసు పెట్టించిన ఘనత ఎమ్మెల్యే కే దక్కిందన్నారు. శ్రీకాళహస్తి రూరల్ మండల అధ్యక్షులు కామేష్ యాదవ్ మాట్లాడుతూ బొజ్జల కుటుంబాన్ని విమర్శించే అర్హత బియ్యపు మధుకు లేదన్నారు. శ్రీకాళహస్తి ప్రజలకు గోపాలన్న ఎనలేని సేవలు అందించారన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెలికం పాపిరెడ్డి మాట్లాడుతూ అపాచి కంపెనీకి శంకుస్థాపన చేసి ముందుకు అడుగు వేయనీకుండా చేసిన ఘనత మధుసూదన్ రెడ్డిదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సిరాజ్

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీకాళహస్తికి చెందిన మైనార్టీ సెల్ నాయకుడు షేక్ సిరాజ్ బాషా నియమితులయ్యారు. ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం మైనార్టీ సెల్ విభాగానికి నూతన కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదివరకే మైనారిటీ సెల్ కార్యదర్శిగా ఉన్న సిరాజ్ బాషాను ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. సిరాజ్ బాషా గతంలో గుంతకల్లు రైల్వే బోర్డు మెంబర్ గా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా కూడా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో సిరాజ్ బాషా సేవలను గుర్తించి వైసిపి అధిష్ఠానం మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. తనకు పదవి రావడం పట్ల సిరాజ్ బాషా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు వి ఖాదర్ బాషాకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అక్రమ నాటు సారా స్థావరాలపై దాడులు

విశాలాంధ్ర – గుడిపాల : గుడిపాల మండలంలోని రాసన పల్లె దళితవాడలో నాటుసారా స్థావరాలపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి రాజగోపాల్ రెడ్డి వెస్ట్ సిఐ రవిశంకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం మెరుపు దాడులు నిర్వహించారు ఈ సందర్భంగా రాసనపల్లె అటవీ ప్రాంతం నందు నిర్వహించిన తనిఖీలలో నాటు సారా తయారుచేసి అమ్మకానికి సిద్ధంగా ఉన్న100 లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకుని అదే గ్రామానికి చెందిన జస్టిన్ (45) అరుణ్ (55) సంపత్లను అదుపులోకి తీసుకున్నట్లు వారి తెలిపారు, అనంతరం సారా తయారీకి సిద్ధంగా ఉన్న 2000 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటు సారా తయారీపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నట్లు ఇప్పటికైనా తయారీకి పాల్పడుతున్న వ్యక్తులు ఆపుకోకపోతే కఠిన చర్యలు జైలు శిక్ష ఉంటుందని పదేపదే కేసులో పట్టుబడితే పీడి యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో సీఐ రవిశంకర్ రెడ్డి,ఎస్సైలు శ్రీనివాసరావ్, రామ్మోహన్, సుధాకర్ రెడ్డి, ఏ ఎస్ ఐ రాజేంద్ర, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి నుంచి వైసిపిలోకి చేరికలు

పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మధు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలోని బిజెపి నాయకులు వైసిపి పార్టీలో చేరారు. శ్రీకాళహస్తి మాజీ మండలం అధ్యక్షుడికి వైసిపి కండువా కప్పి పార్టీలోకి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. అలాగే శ్రీకాళహస్తి మండలం, కె.వెంకటాపురం, సుబ్బానాయుడు కండ్రిగ గ్రామం, బిజెపికి చెందిన 30 కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా బిజెపి మాజీ మండల అధ్యక్షుడు తోమూరు చంగల్ రాయిరెడ్డి, సి.భాస్కర్, కె.కృష్ణారెడ్డి, జి.భక్తారెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, జి.మునస్వామి రెడ్డి, కె.మోహన్ రెడ్డి, ఎస్.మధు, కె.ముని రాజా, ఎం.వెంకటయ్య, ఎం.రవి, కె.రమేష్, ఇ.బత్తయ్య, ఎం.వెంకటరెడ్డి, కె.గురవయ్య, కె.రోశయ్య, ఇ.బత్తయ్య తదితరులకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలకు, అలాగే శ్రీకాళహస్తిలో మధన్న చేస్తున్న అభివృద్ధికి అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై, మా వంతుగా 2024 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డి ని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి, రామిరెడ్డి, దామోదర్ రెడ్డి ,సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్కోర్డు ముత్తు, అమర్నాథ్ రెడ్డి,జై చంద్రారెడ్డి, వయ్యాల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర – పాకాల : పాకాల పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్లాటినం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెన్నయ్ శంకర నేత్రాలయ ఆసుపత్రి వైద్య బృందం వారు, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ సహాయ సహకారాలతో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికిఈ 106 మంది హాజరు కాగా. వీరిలో 17 మందికి ఆపరేషన్లు చేయాలని వైద్య బృందం నిర్ధారించింది. వీరిని ఆదివారం సాయంత్రం చెన్నయ్ శంకర్ నేత్రాలయానికి తీసుకెళ్ళి ఉచితంగా వైద్య సేవలతో పాటు భోజనము, వసతి కల్పించి ఆపరేషన్లు చేయనున్నారు. అనంతరం వీరిని తిరిగి బుధవారం తీసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మారసాని విజయబాబు, కార్యదర్శి మధురాంతకం జగదీశ్వరి, జి ఎం టి మెంబర్ ఆర్ వి ప్రసాద్, ఉపాధ్యక్షుడు మచ్చా కృష్ణమూర్తి , లయన్స్ క్లబ్ ప్రతినిధులు గురుస్వామి నాయుడు, జయరామ నాయుడు, దొరస్వామి నాయుడు, అనీల్ కుమార్, మారసాని మహేష్ బాబు, అలాగే పాకాల లియో క్లబ్ అధ్యక్షుడు గుండ్లూరు దొర పార్థు, జస్వంత్ తో ఈ పాటు పలువురు లియో సభ్యులు పలువురు పాల్గొన్నారు.

భరత్‌ను ఆదరించి ఒక్క అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర – చిత్తూరు : రానున్న శాసనసభ ఎన్నికల లో చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎంఎల్సీ భరత్ కు ఆదరించి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని నియోజకవర్గ మైనారిటీ అధ్యక్ష్యులు కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా మైనారిటీలను కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాన్య ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆదివారం ఇంటింటికి తిరుగుతూ బర్కతుల్లా ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలకు ముఖ్యంగా మహిళలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు అనంతరం రానున్న ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి గా భరత్ ను ఆశీర్వాదించి గెలిపించుకున్నట్లైతే మైనారిటీ లకు మరింత లబ్ధి చేకూర్చేందుకు భరత్ కృషి చేస్తారని ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు కార్యక్రమంలో వైస్ సర్పంచ్ ఏజాజ్, అబ్దుల్ ఘనీ, తన్వీర్ పాషా, తబ్రేజ్, అబ్దుల్లా, నయాజ్, ముబారక్ (టీపూ) మరియు కుప్పం మండల వైస్ ఎంపీపీ షౌకత్ అలీ, కో ఆప్షన్ సభ్యులు అత్తర్, జబీ వుల్లా, తదితరులు పాల్గొన్నారు

మళ్లీ ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తాం: ఎమ్మెల్యే

బైరెడ్డిపల్లి మండలంలో 100 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేశాం

విశాలాంధ్ర – బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలంలో వందకోట్లతో అభివృద్ధి పనులు రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు. ఎన్నికల ప్రచార ప్రచారంలో భాగంగా మండలంలోని నెల్లిపట్ల గ్రామంలో ఆదివారం ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలకు సిమెంటు రోడ్లు తారు రోడ్లు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఎవరికైనా అనుమానాలు ఉంటే తాము అభివృద్ధిని చూపెట్టడానికి సిద్ధంగా ఉన్నానని సవాలు విసిరారు.బైరెడ్డిపల్లి మండలంకు సంబంధించి నెల్లిపట్ల గ్రామ పంచాయతీలో ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతీ ఇంటి గడపకు వెళ్లి ప్రజలను కలుస్తూ గడిచిన ఐదేళ్లలో చేసిన సుపరిపాలన,సంక్షేమాన్ని వివరిస్తూ మే-13 వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థయినా నన్ను, ఎంపీ అభ్యర్థయినా రెడ్డెప్పను ఆశీర్వదించాలని కోరారు. ప్రజలందరూ బాగుండాలంటే జగన్ కావాలి - పెత్తందార్లు బాగుండాలంటే బాబు కావాలి జగనన్న సుపరిపాలన మెచ్చి బైరెడ్డిపల్లి మండలం నెల్లిపట్ల గ్రామ పంచాయతీకి చెందిన సుమారు 200 తేదేపా కుటుంబాలు ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎంపీ రెడ్డెప్ప సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి.ఎంపీపీ రెడ్డెప్ప . జెడ్పిటిసి కేశవులు. వైస్ ఎంపీపీ రూపా జై కుమార్ మరియు మండల, పంచాయతీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీసీవై పార్టీతోనే రైతుల సంక్షేమం

విశాలాంధ్ర – పుంగనూరు: బీసీవై పార్టీ నాయకులు కార్యకర్తలు రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున మండలంలోని ఆరడు గుంట వనమలదిన్నె సింగర్ గుంట పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో ఇంటింటికి బీసీవై పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది ఇంటింటా తిరుగుతూ బీసీవై పార్టీకి సంబంధించిన మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కరపత్రంలో ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు బీసీవై పార్టీ అధికారంలోకి వస్తే అమలు కావడం జరుగుతుందన్నారు. మహిళా సంక్షేమం నిరుద్యోగుల సంక్షేమం కోసం బీసీవై పార్టీ కట్టుబడి ఉండడం జరిగిందని అధికారంలోకి రాగానే అన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా ప్రశాంతంగా జీవించే విధంగా ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పరిపాలన సాగించడం జరుగుతుందన్నారు. అధికారంలోకి రాగానే వృద్ధులు వికలాంగులు వితంతువులకు ఇంటింటా పెన్షన్ పంపిణీ చేసి నిత్యవసర సరుకులు కూడా నేరుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన అందరికీ నూతన ఇల్లు మంజూరు చేసి కట్టి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటేగౌడకి మద్దతుగా నిలవండి

విశాలాంధ్ర – గంగవరం : మండలం చిన్నూరు గ్రామానికి సంబంధించి తేదేపా క్రియాశీలక కుటుంబాల వారు జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన మెచ్చి స్థానికంగా ఎమ్మెల్యే వెంకటేగౌడకి మద్దతుగా నిలవడానికి పార్టీ నాయకులు గణేష్ యాదవ్ ఆధ్వర్యంలో మోహన్ రెడ్డి ,ప్రహ్లాద,శ్రీరాములు రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

బీసీవై పార్టీలో చేరిన పలువురు మైనార్టీ సభ్యులు

విశాలాంధ్ర -పుంగనూరు: పట్టణంలోని రహమత్ నగర్‌కు చెందిన మైనార్టీ సభ్యులు మున్నా మహమ్మద్ బాబులాల్ రహీం వెంకట్రా అన్వయ్య మహబూబ్ బాషా మరి కొంతమంది శనివారం రోజున బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్రా యాదవ్ ఆధ్వర్యంలో బీసీవై పార్టీలో చేరారు. రామచంద్రా యాదవ్ వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న రౌడీయిజం గుండాయిజం కబ్జాలు దుర్మార్గాలు అక్రమ కేసులు దౌర్జన్యం చూసి ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బీసీవై పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఉన్న దౌర్జన్యాలను రౌడీయిజాన్ని తరిమి కొట్టడానికి ప్రజలంతా బీసీవై పార్టీలో చేరడానికి ముందుకు రావాలని ప్రశాంతంగా జీవించాలంటే బిసివై పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలును కోరారు. అంతేగాక రైతుల సంక్షేమం మహిళల సంక్షేమం నిరుద్యోగుల సంక్షేమం బీసీవై పార్టీతోనే లభిస్తుందని తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిడినెల్లూరులో సైకిల్ ర్యాలీ....!

-భారీగా బెంగుళూరు టిడిపి తెలుగు యువత

విశాలాంధ్ర–వెదురుకుప్పం: జీడినెల్లూరు నియోజకవర్గం లోని వెదురుకుప్పం మండలం దేవలంపేట గ్రామం నుంచి ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ వరకు తెలుగు తమ్ముళ్లు ఆదివారం భారీగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు.బెంగుళూరు టిడిపి విభాగం మరియు తెలుగు యువత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి వి.ఎం.థామస్,ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావు అత్యధిక మెజారిటీతో గెలవాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు, మండల అధ్యక్షుడు లోకనాథ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి వి ఎం థామస్ గారి కుమారుడు రాహుల్, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి రావిళ్ల లోకేష్, వెంపరాల కుమారస్వామి, భీమినేని సురేష్, గుత్తా అమర్నాథ్, గుత్తా గురు ప్రసాద్, పావులూరి ఢిల్లీ బాబు, హేమంత్ తలపనేని, తిలక్ ఓలేటి, పావులూరి నవీన్, అత్తిపట్ల స్వరూప్, జ్యోతి తెలపనేని, సీనియర్ నాయకులు సూరి రెడ్డి, బాలాజీ నాయుడు, బట్టే చాణిక్య ప్రతాప్, శ్రీరాములు రెడ్డి, నాగిరెడ్డి, రావెళ్ల వెంకటాద్రి నాయుడు, చక్రి, దామోదర్ రెడ్డి, సతీష్ రెడ్డి, బాబు రెడ్డి, వేమన నాయుడు, సంపతి కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకు పోతున్న తెలుగుదేశం

విశాలాంధ్ర–చిత్తూరు: చౌడేపల్లి మండలం లోని బాలసముద్రం గ్రామపంచాయతీ లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు ప్రచారంలో భాగంగా పుంగనూరు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని బాలసముద్రం గ్రామపంచాయతీలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తేజస్ రాజు మాట్లాడుతూ గతంలో పుంగనూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటలా ఉండేదని, మరలా మనం అటువంటి పూర్వవైభవం తీసుకొని రావాలంటే మనం అందరం తెలుగుదేశం పార్టీ ని ఆదరించాలని,ఈసారి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పుంగనూరు అసంబ్లీ నుండి ఉమ్మడి తెలుగుదేశం,జనసేన,భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా చల్లా రామచంద్రారెడ్డి పోటీ చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కది రప్ప, ప్రదీప్ రాజు,అనీల్ కె.శ్యామరాజు,గిరిరాజు,కుమార్ రాజు, చెంగమరాజు,ఆది,శివ,జగదీష్,బి.జే.పి.జనసేన,తెదేపా కార్యకర్తలు చుక్కానారిపల్లి యువత పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర–కార్వేటినగరం : జీడి నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కలతూరు కృపాలక్ష్మి గెలుపు కోసం డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తెలు ప్రతిభా గాంధీ, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని ప్రచారంలో భాగంగా ఆదివారం కార్వేటినగరం పంచాయతీ పద్మ సరస్సు ఎస్టి కాలనీ, గొల్ల ఇంఖ్లు, జగనన్న కాలనీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటరులను.కోరారు వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి రెండు మూడు లక్షలు లబ్ధి పొందడం జరిగిందని ఎంపీఆర్ ఆర్ లతా బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పేదవారికి ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ప్రచారంలో భాగంగా ఓటర్లు పూల వర్షం కురిపించారు. అక్కడ ప్రజలను ఆప్యాయంగా పలకరించి ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి గెలిపించాలన్నారు. అదేవిధంగా ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. గెలుపు కోసం చెల్లెలు ఎండను సైతం లెక్కచేయకుండా ప్రచారం చేస్తున్నారు. స్థానిక సర్పంచ్ ధనుంజయవర్మ, స్థానిక ఎంపీటీసీ వెంకటేష్, మండల కో ఆప్షన్ నెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్లు ధనశేఖర్ వర్మ, గుణవతి లోకనాథ నాయుడు, శాంతి శేషాద్రి, నాయకులు పద్మనాభ శెట్టి, మునికృష్ణ, రవి రెడ్డి, మురళి, రత్నం రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ఆర్ముగం, ధన శేఖర్ యాదవ్,, పైని రెడ్డి, ధనరాజ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

ఇష్టపడి చదివితే ఏ రంగాల్లోనైనా రాణిస్తారు

విజయాలలో నారాయణ విద్యార్థులే ముందుంటారు

విశాలాంధ్ర – వి.కోట: ఇష్టపడి చదివితే ఏ రంగంలో ఐనా రాణిస్తారని అలాంటి విజయాలకు నారాయణ విద్యా సంస్థల విద్యార్థులు ముందుంటారని స్థానిక నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ కె. గీత అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రంలో ఉన్న నారాయణ పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలలో స్థిరపడ్డారని అన్నారు క్రమ శిక్షణ తో కూడిన విద్యాబోధన తో రాష్ట్ర వ్యాప్తంగా విడుదల కానున్న పదవ తరగతి ఫలితాల్లో ఈ యేడు సైతం పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అతిథులుగా పాల్గొనగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ రాధాకృష్ణ, ఎంఇఓలు చంద్రశేఖర్, మురుగేష్, డి. జి. యం కొండల రావు, ఎ. జి. యం రవీంద్ర ఫణి, రీజనల్ ఇన్చార్జ్ ప్రసాద్, ఏ. ఒ. రాజు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర – కార్వేటి నగరం : కార్వేటినగరం వృద్ధాశ్రమంలోని ఆదివారం కార్వేటి నగరం గ్రామానికి చెందిన షణ్ముగమొదలి మొదటి వర్ధంతి సందర్భంగా వృద్ధులకు స్వీట్లు పండ్లు అన్నదానం నిర్వహించారు. ఆయన కుమార్తె సరస్వతి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వృద్ధులను తల్లిదండ్రులతో సమానంగా చూసుకోవాలని కోరారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రత్యేక హోదా వస్తుంది

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బాబు

విశాలాంధ్ర – కార్వేటి నగరం : కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని జీడి నెల్లూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డి రమేష్ బాబు అన్నారు. ఆదివారం మండల పరిధిలోనే గుండు గాని హరిజనవాడ, ఎం ఎం విలాసం, ఎం కృష్ణాపురం గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చెయ్యి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లనుఅభ్యర్థించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో వృద్ధులకు 4000, వికలాంగులకు 6000, అదేవిధంగా ఇల్లు లేని వారికి 5 లక్షల రూపాయలతో ఇల్లు నిర్మాణం చేపట్టి ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఓటర్లను ఆప్యాయంగా చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.. కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులుశివారెడ్డి,ప్రభాకర్ రెడ్డి,, జై చంద్ర రాజు, యుగంధర్ నాయుడు, అర్జునయ్య, రాజయ్య, దేశయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించండి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర-తడ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సూళ్లూరు పేట నియోజక వర్గంలోని తడ మండలంలోని పోలింగ్ కేంద్రాలను , పోస్టల్ బ్యాలెట్ ఓటర్ హెల్ప్ డెస్క్ లను,జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 ను ప్రశాంతంగా సజావుగా పారదర్శకంగా నిష్పక్షికంగా నిర్వహించేందుకు అందరూ సమిష్టిగా కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం తడ మండల పరిధిలోని బివి పాలెం సమీప స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్, చెక్ పోస్ట్ ను కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించి పోలీస్, జీఎస్టీ, ఎక్సైజ్ తదితర అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం తడ మండల తాసిల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటర్ హెల్ప్ డెస్క్‌ను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో షెడ్, త్రాగు నీరు, ర్యాంపులు, వీల్ చైర్స్ ఏర్పాటు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అందరు అధికారులు సమన్వయంతో పని చేసి సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. కలెక్టర్ తో పాటు సూళ్లూరుపేట ఆర్డిఓ చంద్రముని,తడ తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఉన్నారు.

వెంకటగిరి టీడీపీ బీఫాం రామకృష్ణకే

విశాలాంధ్ర- వెంకటగిరి : వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ ను ఎట్టకేలకు కురుగుండ రామకృష్ణ కి తెలుగు దేశం పార్టీ అధిష్టానం నిర్ణయించింది ఇక్కడ ప్రత్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని ఎదుర్కోవాలంటే కురు గొండ రామకృష్ణ అని బలమైన అభ్యర్థి అని సర్వేలో తేలడంతో పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నది మంగళవారం కేంద్ర పార్టీ టిడిపి కార్యాలయంలో బీఫారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో కురుగొండ్ల రామకృష్ణ కి బీఫారం కేటాయించినట్లు తెలిసింది. ఇదివరకు రామకృష్ణ కూతురు లక్ష్మీ సాయి ప్రియకు అధిష్టానం టిడిపి టికెట్ కేటాయించింది.

వైసీపీ నాయకులకు నివాళులర్పించిన రామ్ కుమార్ రెడ్డి



విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మున్సిపాలిటీలో టీచర్స్ కాలనీ వార్డు-9 లో వైయస్సార్సీపి నాయకులు మాధవయ్య పాళ్యం గ్రామానికి చెందిన గుండ్రా శ్రీహరి రెడ్డి గఅన్నా గుండ్రా నరసారెడ్డి మరణించినారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పార్థవదేహానికి పూలమాలేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వారి వెంట వార్డ్ కౌన్సిలర్లు ఉన్నారు.

వైసిపి నాయకుడిని ఓదార్చిన రామన్న

విశాలాంధ్ర- వెంకటగిరి : వెంకటగిరి లోని మున్సిపాలిటీ వార్డు -9 లో ఏకలవ్య నగర్ లో జగన్నాథం నాగరాజు అమ్మ గంగమ్మ ఇటీవల మరణించిన తెలుసుకొని వారింటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

తిరుమలలో వేడుకగా శ్రీవారి వసంతోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి :తిరుమలలోని వసంత మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు ఆదివారం వేడుకగా అత్యంత శోభాయమానంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవంలో సుగంధాన్ని వెదజల్లే పుష్పాలతోపాటు పలురకాల మధురఫలాలను స్వామివారికి నివేదిస్తారు. ఈ వేడుకల కోసం ఆకర్షణీయంగా మండపాన్ని రూపొందించారు. అలాగే పలురకాల జంతువులు, చెట్ల ప్రతిరూపాలతో సప్తగిరులను తలపించేలా ఈ మండపాన్ని తీర్చిదిద్దారు.ఇందులో భాగంగా శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీమలయప్పస్వామి వారు నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా వసంత మండపానికి వేంచేపు చేశారు. ఉదయం ఆస్థానం చేపట్టారు.వైభవంగా స్నపనతిరుమంజనం వసంతోత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు శ్రీ భూ సమేత మలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు.

అర్ఘ్యపాద నివేదనలో భాగంగా క్షీర(పాలు), దధి(పెరుగు), మధి(తేనె), నారికేళం(కొబ్బరినీళ్లు), హరిద్రోదకం(పసుపు), గంధోదకం(గంధం)తో స్నపనం నిర్వహించారు. వీటితో శంఖధార, చక్రధార, సహస్రధార, మహ కుంభాభిషేకాలను వైఖానసాగమోక్తంగా చేపట్టారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. స్వర్ణరథోత్సవంవసంతోత్సవాల్లో రెండవ రోజు శ్రీభూదేవి సమేత మల యప్పస్వామివారు స్వర్ణరథంపై తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు.ఈ కార్య క్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఈవో ఎవి.ధర్మారెడ్డి దంపతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నామినేషన్ వేస్తున్నా... ఆశీర్వదించండి :వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు, నియోజకవర్గ ప్రజలందరూ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ కోరారు. ఆదివారం గూడూరు సనత్ నగర్లోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంగళవారం ఉదయం 8.30 గంటలకు రాజరాజేశ్వరి గుడిలో ప్రత్యేక పూజల అనంతరం బయల్దేరి సంగం థియేటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు.అందరినీ కలుపుకుపోవడం వైకాపా సిద్ధాంతం న్నారు. ఆ సిద్ధాంతాన్ని పాటిస్తున్నారు. అన్ని మండలాల్లో పార్టీ క్యాడర్ మంచి ఉత్సాహంతో పనిచేస్తున్నారన్నారు. ప్రతి లీడర్ బాధ్యతగా ముందుకు సాగుతున్నారన్నారు. బైక్ ర్యాలీ ఇందుకు నిదర్శనమన్నారు. కోట నుండి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, నల్లపరెడ్డి వినోద్ రెడ్డిలు ఆధ్వర్యంలో కోట మండలంలో విస్తృతంగా పర్యటించామన్నారు. వాకాడు, చిట్టమూరు చిల్లకూరు మండలాల్లోనూ మంచి వాతావరణం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తవత్సల్ రెడ్డి, నేదురుమల్లి రంజన్ కుమార్ రెడ్డి, నల్లపరెడ్డి వినోద్ రెడ్డి, ఎంపీపీ బూదూరు గురవయ్య, మహేంద్ర రెడ్డి, మొబీన్ బాష, ఎల్లా శ్రీనివాసులు, మెట్టా రాధాకృష్ణా రెడ్డి, వాయుగుండ్ల నాగరాజు, శేషారెడ్డి, బాలకృష్ణా రెడ్డి, నాగూర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఉదయ్ కుమార్, తాళ్లూరు శ్రీనివాసులు, కొండూరు సునీల్ రెడ్డి, అన్నం మురళి, చోళవరం గిరిబాబు, దాసరి వెంకటేశ్వర్లు, జమళ్ళ వాసు, షంషీరా బేగం, బిక్కు సాహెబ్, హాషిం, జలీల్, అల్తాఫ్, బాబు, ఇమ్రాన్ పాల్గొన్నారు.

టీడీపీ కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం : గంజి మాధవయ్య

టీడీపీలో చేరిన గోపాలకృష్ణాపురం, మాజీ వైస్‌సర్పంచు, వార్డు సభ్యులు

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : తెలుగుదేశం కూటమి అధికారంలోకి వస్తేనే గ్రామాల అభివృద్ధి ప్రజలకు సంక్షేమం అందుతుందని పుత్తూరు రూరల్ క్లస్టర్ ఇంచార్జ్ గంజి మాధవయ్య పేర్కొన్నారు పుత్తూరు రూరల్ మండలం గోపాలకృష్ణ పురం కు చెందిన మాజీ వైస్ సర్పంచ్ రామయ్య వార్డు మెంబర్ సురేష్ మరియు వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాధవయ్య మాట్లాడుతూ.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సూపర్ సిక్స్ అనే భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాలలో మౌలిక వసతులు పూర్తిగా దెబ్బతిన్నాయి.. గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి తెలుగుదేశం పార్టీ మరియు భాను ప్రకాష్ శ్రమిస్తారని తెలిపారు వైసీపీ ప్రభుత్వంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని వాపోయారు.ఉన్న ఎన్నికల్లో అందరూ కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా గాలి భాను ప్రకాష్ గారిని, ఎంపీగా దగ్గుమళ్ల ప్రసాద్ రావు గారిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేసారు.వైసిపి నుంచి టిడిపిలో చేరిన వారు మాజీ వైస్ సర్పంచ్ ఇ.రామయ్య, వార్డు మెంబర్ ఇ.సురేష్, వైసీపీ కార్యకర్తలు. టి.చిన్ని, పి.కాంతారావు, టి.నైనప్ప, ఏ.అశోక్, ఏ.కనకయ్య, కే.మురగయ్య, కే.మణి, నాధముని, టి.రాంప్రసాద్ ఉన్నారు.. ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ టిడిపి అధ్యక్షుడు డి.రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఏ.బాలాజీ, టీడీపీ నాయకులు పాండురంగయ్య, చిన్నా, గంగాకుమార్, గంగయ్య, ముని లక్ష్మమ్మ, కన్నయ్య, హరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రూరల్‌లో వైసీపీ ఖాళీ ..టీడీపీలోకి క్యూ కట్టిన బడా నేతలు

ఒక్కసారిగా విరిగిన ఫ్యాన్ రెక్కలు..సైకిల్ ఎక్కిన "బడి సుధాయాదవ్"

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోలుకోలేని విధంగా ఆ పార్టీ నేతలు, ప్రముఖులు, బడ నేతలు హ్యాండ్ ఇచ్చారు. తిరుపతి రూరల్ మండలంలో దాదాపు ఫ్యాన్ పార్టీ ఖాళీ అయింది. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఆశించి నిరాశ చెందిన రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ స్పష్టమైన హామీ లభించడంతో చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో సైకిల్ ఎక్కేశారు. ఉండవల్లిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.చంద్రగిరి రాజకీయాల్లో 25 ఏళ్ల అనుభవం, మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, ఎంపీ గల్లా జయదేవ్ ఆశీస్సులతో సమస్యలపై పోరాట తీరు, ప్రశ్నించే తత్వం గల బడి సుధాయాదవ్ రాకతో టీడీపీ బలోపేతం అయిందని చెప్పవచ్చు. పోరాట యోధుడు గా తనకంటూ నియోజకవర్గ వ్యాప్తంగా ఓ బ్రాండ్ సెట్ చేసుకున్న బడితో వైసీపీకి వెన్నులో వణుకు మొదలైంది. ఆయనతో పాటు ఆయన వర్గం మొత్తం పార్టీలో చేరడంతో తెలుగుదేశం పార్టీ క్యాడర్ లో జోష్ పెరిగింది. 2019లో ఫ్యాన్ స్పీడ్ లో కూడా మెజారిటీ తీసుకు రాగలిగారంటే ఆయన నాయకత్వ లక్షణాలు, ఆయన పై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనం. ఈసారి చంద్రగిరి కోట పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని, గెలుపును చంద్రబాబు నాయుడు గారికి కానుకగా ఇస్తామని బడి సుధాయాదవ్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.టీడీపీలోకి క్యూ కట్టిన బడా నేతలు తిరుపతి రూరల్ మండలం, మల్లంగుట పంచాయితీకి చెందిన వైసీపీ సింగిల్ విండో డైరెక్టర్ మునికృష్ణా రెడ్డి, సాయినగర్, పుదిపట్ల ఎంపీటీసీ లు పూతలపట్టు వినోద్ కుమార్, మణ్యం శ్రీకాంత్, పుదిపట్ల వైస్ సర్పంచ్ మునిరత్నం నాయుడు, వైసీపీ సీనియర్ నేత ఎస్. ధనంజయ రెడ్డిలు వైసీపీ గుడ్ బై చెప్పేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబపాలన, ఒంటెద్దు పోకడలతో విసిగివేసారే టీడీపీలో చేరుతున్నామని అంటున్నారు. పార్టీ జెండా మోసినవారికి ప్రాధాన్యం, గుర్తింపు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు లోలోన కుమిలి పోతున్నారు. అందరూ పులివర్తి నాని గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

టీడీపీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

విశాలాంధ్ర-వెంకటగిరి : మన మస్తాన్ చారిటబుల్ ట్రస్టు నందు పొట్టేళ్ళ వెంకటరమణ యాదవ్ ఆధ్వర్యంలో డక్కిలి మండలం నరసనాయుడు పల్లి గ్రామం నుండి యువత టీడీపి నుండి డాక్టర్ మస్తాన్ యాదవ్‌లసమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ జగనన్న చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన యువతకు మంచి భవిష్యత్ ఉంటుంది అని, మీకు ఎల్లవేళల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

విజయమే లక్ష్యంగా ముందుకు సాగుదాం- డాక్టర్ మస్తాన్ యాదవ

విశాలాంధ్ర-వెంకటగిరి : తిరుపతిజిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటగిరి మున్సిపాలిటీలో 3,4,6 వార్డులలో ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ వైస్సార్సీపీ పై రోజురోజుకి పెరుగుతున్న ప్రజాదారణ చూస్తుంటే మన రామన్న భారీ మెజారిటీతో వైస్సార్సీపీ జెండా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాయి కృష్ణ యాదేంద్ర,కలిమిలి రాంప్రసాద్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్పర్సన్ దొంతు శారదా , మునిసిపల్ చైర్పర్సన్ నక్క భానుప్రియ పాల్గొన్నారు.

నియోజక వర్గాలలో జిల్లా ఎన్నికల అధికారి సుడిగాలి పర్యటన

సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యటన

విశాలాంధ్ర- తిరుపతి : ఆదివారం ఉదయం నుండి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పలు నియోజక వర్గాల్లోని పోలింగ్ కేంద్రాలను, ఇంటీరిం స్ట్రాంగ్ రూం లను, పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ తదితర ఎన్నికల సంబంధిత అంశాల పరిశీలనలో భాగంగా...సత్యవేడు నియోజకవర్గంలోని నారాయణవనం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ స్టేషన్లు 141, 142, 143 లను పరిశీలించి సెక్టార్ అధికారులు, బిఎల్వో లతో మాట్లాడుతూ సదరు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో పోలీస్ బందోబస్తు సక్రమంగా ఉండాలని, పోలింగ్ కేంద్రంలో నీడ ఏర్పాటుకు షామియానా ఏర్పాటు ఉండాలని, ర్యాంపు తదితరాలను పరిశీలించారు. పోస్టు నుండి రిటర్న్ అయిన పెండింగ్ ఎపిక్ కార్డులు అన్నిటినీ సంబంధిత ఓటర్లకు బిఎల్వో ల ద్వారా అందచేయాలని సూచించారు. క్లైమ్స్ పెండింగ్ పై దృష్టి పెట్టి ఈ నెల 25 నాటికి పూర్తి కావాలని, ఎ ఎస్ డి లిస్ట్ పక్కాగా తయారు కావాలని, హోం ఓటింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్, ఏర్పాటు, కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని ఈఆర్ఓ తెలిపారు. సెక్టరల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ కు విధులు కేటాయించబడిన సిబ్బందికి కనీస వసతులు ఏర్పాటు కల్పించాలని సెక్టరల్ అధికారులు, బిఎల్వో లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు ఈఆర్ఓ నరసింహులు, నారాయణవనం తహశీల్దార్ శంకర్ రావు సెక్టరల్ అధికారులు, బిఎల్వోలు అధికారులు పాల్గొన్నారు.

పొన్నురంగం సేవలు అభినందనీయం :డిఈవో

విశాలాంధ్ర-కార్వేటి నగరం :మండల పరిధిలోని కోదండ రామాపురం ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్న పిల్లి గుండ్ల పొన్నురంగం ఉపాధ్యాయుడిగా చేసిన సేవలు అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజు అన్నారు. కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవీ విరమణ సన్మాన సభ కు ఎంఈఓ విజయ్ కుమార్ అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పొన్నురంగం చేసిన సేవలు భేష్ గా ఉందని అన్నారు. అనంతరం ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏ పాఠశాలలో పనిచేసిన టీచర్ పొన్నురంగం ఆ పాఠశాలకు వన్నె తీసుకు వచ్చారని పేర్కొన్నారు. అనంతరం ఎంఈవో విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల స్నేహభావంతో పనిచేశారని అందుకే విద్యార్థుల పట్ల ఆ గ్రామస్తుల పట్ల టీచర్ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారన్నారు. ఉపాధ్యాయ వృత్తి అంటే అంకితభావంతో పనిచేశారని సంతోషం వ్యక్తం చేశారు. పలు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు. అనంతరం పొన్నురంగం దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం గాయత్రి దేవి, హెచ్ఎంలు కృష్ణమందడి, కేకే సుబ్రహ్మణ్యం, రమేష్ బాబు,, ఆశీర్వాదం, కార్వేటి నగరం మండలం,, శ్రీ రంగరాజపురం మండలం, వెదురు కుప్పం మండలం, పుత్తూరు మండలాల నుంచి ఉపాధ్యాయులు పాల్గొనడం విశేషం.

టిడిపి అభ్యర్థులకు బీఫారాలను అందించిన అధినేత

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా చెందిన పలువురు టిడిపి అభ్యర్థులకు ఆదివారం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బీఫారాలను అందజేశారు . అమరావతి పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో చిత్తూరు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావు తో పాటు, చిత్తూర్ అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్మోహన్, గంగాధర్ నెల్లూరు అభ్యర్థి తామస్ కు, నగిరి నియోజవర్గ అభ్యర్థి భాను ప్రకాష్ కు. చంద్రగిరి అభ్యర్థి పులివర్తి నాని, పూతలపట్టు అభ్యర్థి మురళీమోహన్ లకు పార్టీ అధినేత బి ఫారాలను అందించి భీ ఫారం అందుకున్న ప్రతి అభ్యర్థి విజయం సాధించాలని ఆదేశించారు. అనంతరం పార్టీ అభ్యర్థులచే ప్రమాణం చేయించారు.

గంగమ్మ జాతర

వాయిదా సాంప్రదాయ విరుద్ధం

పునః పరిశీలన చేయండి

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి ఎన్నికల రిటర్నింగ్ అధికారి నగరపాలక సంస్థ కమిషనర్ కి,జిల్లా కలెక్టర్‌కి నవీన్ విజ్ఞప్తి...శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర వాయిదా నిర్ణయంపై దేవాదాయ శాఖ,పోలీస్, నగరపాలక సంస్థ, తరతరాలుగా అమ్మవారి విశ్వరూపాన్ని తయారుచేసే తిరుపతి విశ్వ బ్రాహ్మణ స్వర్ణకారులతో,మట్టిని తీసుకువచ్చే కుమ్మరి వాళ్లతో, వేదికను తయారు చేసే వడ్రంగితో సహా అవిలాల లోని గ్రామ పెద్దలు కైకాల వంశస్తులతో తిరుపతి లోని స్థానిక భక్తులతో వెంటనే జిల్లా కలెక్టర్ పోలీస్ ఉన్నతాధికారులు నగరపాలక సంస్థ కమిషనర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి స్థానికుల ఆలోచనలను,సూచనలను పరిగణలోకి తీసుకొని ఏకాభిప్రాయంతో జాతర నిర్ణయం తీసుకొని ప్రకటించాలన్నారు!తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతరను ఎన్నికల కారణంగా వాయిదా వేస్తున్నట్లు ఆలయ ఈవో ఎవరి ఆదేశాల మేరకు వాయిదా నిర్ణయం తీసుకున్నారో స్థానిక భక్తులకు సమాధానం చెప్పాలన్నారు!శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతరకు వందల సంవత్సరాల చరిత్ర ఉందని, ఆనవాయితీ ప్రకారం అవిలాల చాటింపుతో తిరుపతి జాతర ప్రారంభమవుతుందని, తరతరాలుగా జరుగుతున్న గంగమ్మ జాతర సాంప్రదాయానికి మంగళం పాడేలా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం మహా అపచారం అన్నారు!ప్రపంచ దేశాలలో కరోనా వైరస్ కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించిపోయిన సమయంలో సైతం ఆనవాయితీ ప్రకారం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలను గంగమ్మ జాతరను ఏకాంతంగా నిర్వహించారున్న విషయాన్ని అధికారులు గుర్తించి సాంప్రదాయం ప్రకారం ఎన్నికలతో సంబంధం లేకుండా పటిష్టమైనటువంటి పోలీస్ బందోబస్తు నడుమ యధావిధిగా తిరుపతి ప్రజల గ్రామదేవత, పిలిస్తే పలికే తల్లి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతరను నిర్వహించాలన్నారు! ప్రపంచ యుద్ధాలు,ప్రకృతి వైపరిత్యాలు వస్తె వాయిదా అనివార్యం అనిపిస్తే సాంప్రదాయ పండుగలను, ఏకాంతంగా కైంకర్యాలను జరిపించి ప్రాయశ్చిత్తము చేసి వేరే రోజులలో ఉత్సవాలు చేసుకునే అవకాశం ఉందనీ మరి అలాంటి పరిస్థితులు తిరుపతిలో లేవని ఎన్నికలకు గంగమ్మ జాతరకు ముడిపెట్టి వాయిదా వేసే అనాలోచిత నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు!రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఉగాది శ్రీరామ నవమి రంజాన్ లాంటి అనేక పండుగలు ఊరు వాడ నిర్వహించారని, భద్రాచలంతో పాటు ప్రతి శ్రీరాముని దేవాలయంలో ఎంతో వైభవంగా కల్యాణాలు జరిగాయన్నారు!ఏపీలో రాబోవు రోజులలో వినాయక చవితి,దసరా, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలక్షన్స్ వస్తే అప్పుడు ఇలానే వాయిదా వేస్తారేమో అన్న అనుమానాలు హిందూ భక్తులలో కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు!గంగమ్మ జాతర విషయంలో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే స్థానిక అమ్మవారి భక్తుల నుంచి వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాధికారులను, అధికారి పార్టీ నాయకులను నవీన్ హెచ్చరించారు.

అమ్మల చరిత్ర ఉన్నంత కాలం 'అమ్మముచ్చట్లు'

పుస్తకావిష్కరణ సభలో కాకరాల

విశాలాంధ్ర- తిరుపతి: ఈ భూమి మీద అమ్మల చరిత్ర ఉన్నంత కాలం 'అమ్మ ముచ్చట్లు' పుస్తకం శాశ్వతత్వం గా ఉంటుందని ప్రముఖ రంగస్థల, సినీ నటులు కాకరాల అన్నారు. సీనియర్ జర్నలిస్టు రాఘవశర్మ రచించిన 'అమ్మముచ్చట్లు' పుస్తకాన్ని ఆకాశవాణి విశ్రాంత డైరెక్టర్ ఆకుల మల్లేశ్వర రావు అధ్యక్షతన తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉదయంవేమన విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో జరిగిన సభలో కాకరాల ఆవిష్కరించి ప్రసంగించారు. తానూహించనట్టే సభ బాగా జరిగిందని, ఈ పుస్తకానికి మీ అందరి నుంచి ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు.ప్రముఖ రచయిత్రి, ఒంగోలుకు చెందిన కాంతి నల్లూరి పుస్తకాన్ని సమీక్షిస్తూ, అమ్మలోని అభ్యుదయ వాదికి, సంప్రదాయ వాదికి మధ్య నిత్యం ఘర్షణ జరగుతుంటుందని, అభ్యుదయ వాదే ఎప్పుడూ గెలుస్తుంటుందని ఆమె పేర్కొన్నారు. నిత్యం ప్రశ్నిస్తూ, తర్కిస్తూ, ఘర్షణ పడుతూ మన మధ్యే అమ్మ ఉంటుందని అన్నారు. పని సంస్కృతికి అమ్మ ఒక ప్రతీక అన్నారు. పుస్తకం చదువుతుంటే సమాజం కోసం వీరేశలింగం, కొడవటి గంటి, శ్రీపాద ఎంత కష్టపడ్డారో తెలుస్తుందని గుర్తు చేశారు. ఈ పుస్తకావిష్కరణ సభకు అధ్యక్షత వహించిన ఆకుల మల్లేశ్వరరావు మాట్లాడుతూ, 'అమ్మ ముచ్చట్లు' రచయిత మనల్ని నడిపిస్తాడని, మళ్ళీ గతంలోకి తొంగి చూసేలా పుస్తకం ఆసక్తికరంగా ఉందని పేర్కొన్నారు. వాక్యాల్లో పద చిత్రాలు,భావ చిత్రాలు కూడా ఉన్నాయని వ్యాఖ్యానించారు. సాహితీవేత్త డాక్టర్ డి.ప్రేమావతి మాట్లాడుతూ అమ్మ విమలమ్మకు ధైర్యం ఎక్కువ, శక్తి కూడా ఎక్కువేనని అన్నారు. అటవీ రేంజ్ అధికారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జన్మకు మూలమైన అమ్మను అనాథాశ్రయాల్లో ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనం ఇలా చేస్తే మన పిల్లలు కూడా మనల్ని అలాగే చూస్తారని హెచ్చరించారు. ప్రముఖ చిత్రకళాకారిణి కిరణ్ కుమారి, డాక్టర్ బాలాజి, డాక్టర్ గాయత్రి తదితరులు ఆప్తవాక్యాలు పలికారు.

సత్య వేడు, శ్రీకాళహస్తిలో గెలుపు బాధ్యత మీదే

ఎస్సీవీని ఆదేశించిన చంద్రబాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సత్యవేడు, శ్రీకాళహస్తి నియోజక వర్గాల్లో తెలుగుదేశం అభ్యర్థులు గెలిచేలా పార్టీ క్యాడర్ ను సమన్వయం చేస్తూ కీలక పాత్ర పోషించాలని. గెలుపు బాధ్యతలు మీదేనని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడును ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. సత్యేవేడులో శనివారం రాత్రి బహిరంగసభ అనంతరం పార్టీ ముఖ్య నేతలతో చంద్రబాబు అంతర్గత సమావేశం నిర్వహించారు. వారు తాము ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. వైసీపీ ఎమ్మెల్యేగా పని చేసిన కోనేటి ఆదిమూలం ప్రస్తుతం టీడీపీ అభ్యర్థి కావడం స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. దీంతో పార్టీ క్యాడర్, అభ్యర్థుల మధ్య సమన్వయం చేస్తూ కీలకంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడును చంద్రబాబు కోరారు. ప్రతి ఓటు ముఖ్యమని ప్రతి నాయకుడు, కార్యకర్తను ప్రోత్సహిస్తూ అభ్యర్థులతో సమన్వయం చేసుకుంటూ పార్టీని విజయ పథంలో నడిపించేలా చేయాలని బాబు సూచించారు. సత్యవేడు, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో పార్టీలో అంతర్గత విభేదాలు, స్థానిక సమస్యలను సీనియర్ నేతగా పరిష్కారం చేస్తూ పార్టీ అభ్యర్థులు, క్యాడర్ కలిసి ఏకతాటిపైకి తీసుకువచ్చి అధిక మెజార్టీతో గెలిచే విధంగా చేయాలని కోరారు. శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఆ బాధ్యతలు తీసుకుని ముందుకు పోవాలని చంద్రబాబు సూచించారు.

బీఫామ్ అందుకున్న పులివర్తి నాని

చంద్రగిరి గెలుపును కానుకగా ఇస్తామని హామీ

విశాలాంధ్ర - చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని బీఫామ్ ను అందుకున్నారు. విజయవాడలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పులివర్తి నాని బీఫామ్ ను అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. అందరి సహకారం, సమన్వయంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో చంద్రగిరి కోటపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. 20 ఏళ్లు కల సాకారం చేసి, గెలుపును కానుకగా ఇస్తామని పులివర్తి నాని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. పులి వర్తి నాని గెలుపు కోసం సైనికుల వలే పనిచేసి గెలిపించుకొంటామని హామీ ఇచ్చారు.